# మొలకెత్తి

— మున్నెం శారద

దీక్షితులు పంచాంగం చేతబుచ్చుకుని అస్థిమితంగా వరండాలో పచార్లు చేస్తున్నాడు. చల్లగాలి వీస్తున్నా ఆయన మొహంలో చిరు చెమటలు అలముకుంటున్నాయి. చేతిలో పంచాంగాన్ని పదేపదే చూసుకుంటూ, ఆ చూపుల్ని సిమితంగా అక్కడ వుంచలేనట్లు లోపల మూసివున్న గది తలుపుమీద కేంద్రీకరిస్తున్నాడు.

మంచమ్మీద ఎటూ తోచని స్థితిలో కూర్చుని వున్న వయసుమీరిన ఆయని తల్లి క్షణానికోసారి ఆకాశంలోకి చేతులు జోడించి ఏదో ప్రార్థిస్తూన్నదానిలా గొణుక్కుంటోంది.

అక్కడే స్తంభానికి జేరబడి కూర్చున్న పదిహేనేళ్ళ దీక్షితులి కూతురు సుందరి–వస్తూన్న నిద్రనాపుకుని ఆవులిస్తూ కూర్చుంది.

దూరంగా ఎక్కడో నడిజాము సూచనగా కోడి కూసింది. చీకటిని తరమాలనే వృథా ప్రయత్నం చేస్తున్నట్లు వెన్నెల బయలంతా నిండింది. ఉండీవుండి వీస్తూన్న చల్లగాలికి పగలంతా అలసిపోయిన ప్రాణికోటి ఆ వేసవి రాత్రి ఒళ్ళుమరచి నిద్రపోతూన్న ఆ సమయంలో ఒక్క దీక్షితులుగారింట్లోనే ఆ అర్థరాత్రి సందడిగా దీపాలు వెలుగుతున్నాయి.

లోపలి గదిలో సుభద్ర అరుపులు ఎక్కువయ్యేయి।

ఆగి ఆగి ఆమె పెడుతూన్న కేకలకి బయట కూర్చున్న అందరిలోనూ ఆందోళన స్పష్టంగా గోచరిస్తున్నది.

"చాలా ఆలస్యంగా వచ్చిన కాన్పు। మా వూరు తీసికెళ్తామంటే ఒప్పుకున్నావు కాదు। ఏదన్నా అవుతే ఈ వూళ్ళో దిక్కెవరు?" కాస్త నిష్ఠూరంగానూ, మరికాస్త బాధగానూ అన్నాడు అనదాని.

అతను సుభద్ర అన్నగారు–దీక్షితులికి బావమరిది.

దీక్షితులకీ ఆ మాటలు నిజమేననిపించేయి.

వీణ్ణి పిల్లవాడనుకొని ప్రేమగా పెంచుతున్నాం! వీడు చివరికి పాపై తండ్రినే కాటెయ్యబోతున్నాడు! ఆ రోజు అవధాని మాటలు వింటే ఏ అనర్థమూ వుండేదికాదు! సుభద్రకి కాదూ-కూడదంటే యింకా కనే వయసుంది తనకి? అన్ని ఆశలూ పెంచుకున్న ఒక్కగానొక్క కొడుకు

సుభద్రకి ఇది చాలా ఆలస్యంగా వచ్చిన గర్భిణీ. సుందరి పుట్టిన పదిహేను సంవత్సరాలకి ఇంక తమకు పిల్లలేవిటి అనుకునే సమయంలో సుభద్ర గర్భవతయ్యింది.

ఇన్నాళ్ళకి తమని పున్నామ నరకంనుండి తప్పించేందుకు కొడుకే పుటబోతున్నాడని అందరూ అన్నారు. వంశోద్ధారకుడు లేకపోవటం తమ వంశానికే లేదని గట్టిగా చెప్పింది దీక్షితులి తల్లి.

ఆ సంతోషంలో సుభద్రని దగ్గరుండి జాగ్రత్తగా చూసుకోవాలన్న ఉద్దేశ్యంతోనే పుట్టింటికి పంపటానికి దీక్షితులు నిరాకరించేడు. పైగా అక్కడెవరున్నారు?

సుభద్ర తల్లి కాలంచేసి రెండు సంవత్సరాలయ్యింది. అందుకే ఒక విధంగా అతను సుభద్రని కన్నవారింటికి పంపలేదు। కాని.... ఇప్పుడామె పడ్తూన్న ప్రసవ వేదన చూస్తోంటే తప్పుపని చేసేననిపించింది అతనికి. ఎటుపోయి ఎటొచ్చినా అక్కడ పెద్ద డాకర్లుంటారు. 'ఇక్కడ మంత్రసాని మరియమ్మ చేతుల్లో సుభద్ర క్షేమంగా తనకి దక్కుతుందా?' అన్న అనుమానం లీలగా స్ఫురించి దీక్షితులు వణికిపోయేడు.

లోపల సుభద్ర ప్రాణాలతో పెనుగులాడుతోంది

ప్రాణాలుగ్గబెట్టి ఆమె పెడుతూన్న బొబ్బలు అందుకు సంకేతాలు।

సరిగ్గా పన్నెండు గంటల ముప్పయి నిమిషాలకు సుభద్ర పెట్టిన చావుకేకకి అందరూ ఉలిక్కిపడి తలుపుల దగ్గరికి పరిగెత్తేరు।


"మగపిల్లవాడు। తల్లీబిడ్డా క్షేమం।" అంది మరియమ్మ తలుపు సందులోంచి తలపెట్టి నవ్వుతూ.

"హమ్మయ్య।" అంటూ అందరూ గుండెల నిండుగా వూపిరి పీల్చుకున్నారు.

దీక్షితులు ఛాతీ వెడల్పయింది. అంతసేపూ పడ్డ ఆవేదనని ఆ క్షణంలోనే మరచిపోతూ గాలిలో తేలుతున్నట్లు వరండాలోకొచ్చేసి, "అమ్మా। నాకు కొడుకే పుట్టాడు" అన్నాడు గర్వంగా తల్లితో.

ఆవిడ నవ్వింది. "ఆ విషయం నాకెప్పుడో తెలుసుగాని, ముందు పంచాంగం చూడు। ఒక్క ఘడియ మారినా జాతకమంతా తారుమారయి కూర్చుంటుంది" అంది గంభీరంగా.

పోటీలో మొదటి బహుమతి రూ. 500 పొందిన కథ



దీక్షితులు ఆశ్చర్యంగా తల్లి ముఖంలోకి చూసి గబగబా పంచాంగం పేజీలు తిరగేసేడు.

ఆ వెంటనే పిల్లవాడు పుట్టిన ఘడియలతో పాటు తిధి వార నక్షత్రాలన్నీ తోకపుస్తకంలో శ్రద్ధంగా నోటు చేసుకున్నాడు.

*　　*　　*

దీక్షితులు, అవధాని సుబ్బయ్య శాస్త్రిలుకి ఎదురుగా కూర్చున్నారు.

సుబ్బయ్యశాస్త్రిలు రాశి చక్రంగీసి ఏవో లెక్కలురాశి దీక్షగా గుణించుకొంటున్నాడు.

దీక్షితులు ఆలోచిస్తున్నాడు. 'ఇన్నాళ్ళకు తనకు కొడుకు పుట్టటంలో ఏదో విశేషముండి తీరాలి! ఎందుకో వాడు సామాన్య జాతకుడు కాడనిపిస్తోంది! వాడేదైనా ఘనకార్యం చెయ్యటానికే పుట్టి వుంటాడు' అనిపించిందతనికి

అవధాని శాస్త్రిలుగారివంకే చూస్తున్నాడు.

సుబ్బయ్యశాస్త్రిలు దీక్షితులివేపో చూపు చూసి అవధానివైపు తిరిగేడు.

'పిల్లవాడిది దివ్యమైన జాతకం! జాతక రీత్యా లగ్నమందు గురువు వుండటంచే-శుక్ర మహాదశ ప్రవేశించుటవలన అబ్బాయి జాతకం అతని పరంగా అద్భుతంగా వుంటుంది అతను మహారాజులా బ్రతుకుతాడు" అంటూ ఆగేడాయన.

అంత బాగా చెప్పినా దీక్షితులికి ఎందుచేతనో సంతృప్తి కల్గలేదు!

"వీళ్ళలాగే చెబుతారు! జీవితమన్నాక కొన్ని మెలిక-ప్రత్యేకతా వుండకుండా వుంటుందా? తన కొడుకు ఒక్క దబ్బుతో

తలదూగటమేనా తనకి కావాల్సింది! ఏదైనా విశిష్టత వుండకపోతుందా?"

దీక్షితులు మౌనంగా వుండటాన్ని మరో విధంగా భావించుకొని "అతని వరంగా అంటున్నారు" అంటూ శాస్త్రిగార్ని రెట్టించేడు అవధాని.

సుబ్బయశాస్త్రులు కాస్సేపు కళ్ళుమూసుకొని మౌనం పాటించేడు. ఆ పైన కళ్లుతెరచి "మీరు అబ్బాయికి ఏమౌతారు?" అన్నాడు పాలోచనగా.

"మేనమామని" అన్నాడు అవధాని.

శాస్త్రిగారు క్షణం తటపటాయించేరు.

"చెబుతున్నానుగా! అతని జాతకానికేం లోటులేదని.... ఎటొచ్చీ ఈ నక్షత్రాన పుట్టడాన్నే...."

"చెప్పండి శాస్త్రిగారూ!" అన్నాడు అవధాని అభయమిస్తున్నట్లు.

"మరేంలేదు. ఇతను తండ్రి గండాన పుట్టేడు. ఈ నక్షత్రంలో పుట్టిన వాళ్ళకి తండ్రి సంవత్సరంకన్నా బ్రతకడు!"

అవధాని వులిక్కిపడ్డాడు! దీక్షితులు త్రుళ్ళిపడ్డట్లు చూసేడు!

"దీనికి శాంతులేమైనా తలవిస్తారా?" అవధాని ఆదుర్దాగా అడిగేడు శాస్త్రులు నవ్వేడు. ఆ నవ్వులో జాలి మిళితమైవుంది. "పిల్లవాడు పుట్టిన ఘడియ శాంతులికి లొంగేరకంకాదు అయినప్పటికీ పదమూడవరోజు శాంతి, నవగ్రహజపం, నక్షత్రజపం చేసుకొని ఆద్య పేక్షణచేయండి. నవధాన్యాల దానం, నక్షత్ర దానంచేసి బీదలకి అన్నదానం చేయం ఇదంతా మన తృప్తికోసం" అంటూ లేచేడు సుబ్బయ్యశాస్త్రులు.

దీక్షితులు భారంగాలేచి బయటకివచ్చేడు. అతని వెనకే అవధాని బావగారిని అనుసరించేడు

* * *

సంధ్యావందనం ముగించి, దేవుడి ముందు దీపంపెట్టి వరండాలో స్తంభానికిజేరబడి దీర్ఘాలోచనలో మునిగిపోయేడు దీక్షితులు. అవధాని బావగారి మొహంలోకిచూసేడు! అతనికి తెలుసు! దీక్షితులు బాధ! కొడుకు పుట్టినందుకుగాను అతనీ వారంరోజులూ గాలిలో తేలిపోయేడు! ఆనందసాగరంలో ఓలలాడేడు! కాని.... ఈ ఆనందం అట్టేకాలం నిలవనిదని. ఆ అమృత భాండంలో విషబిందువులు చిలుకుతాయని అతడనుకోలేదు! అందులో అతనికి జాతకాలపట్లవున్న నమ్మకం అంతా యింతా కాదు!

దీక్షితులి తల్లి దిగులుగా కూర్చొంది. ఆమె ఆలోచనలు మరో విధంగా వున్నాయి!

దీక్షితులు ఆమెకు ఒక్కగానొక్క కొడుకు! దీక్షితులు భూమ్మీద పడకముందే దీక్షితులి తండ్రి రామశాస్త్రికి భూమ్మీద నూకలు చెల్లిపోయేయి! అతను రామాలయం పూజారి. అతను అకస్మాత్తుగా పోవటంతో ఆవిడ తలచెడి పుట్టింటచేరి, అన్నగార్ల నిరాదరణ, వదినగార్ల ఈసడింపుల మధ్య మనసు చంపుకొని దీక్షితుల్ని అన్నివిధాల సమర్థుడిగా పెంచుకొచ్చింది. అతనికోసం అన్నీ భరించింది. అతనే లోకంగా మమతలు పెంచుకొంది.

అలాంటి ఒక్కగానొక్క కొడుకు చేతుల్లో తన జీవితం వెళ్ళమారి పోతుందని అనుకొన్న సమయంలో ఈ విపత్తేమిటి? 'ఆవిడమంచంలో అదేపనిగా కుమిలిపోతోంది.

వంటయింటికి శుద్ధిపెట్టి, మడిచీర మార్చి పిల్లవాణ్ని ఒళ్ళోవేసుకొని గడప కవతలగా నిశ్శబ్దంగా కూర్చొంది సుభద్ర.

ఆవిడి ముఖంలోకూడ కొడుకు పుట్టిన ఆనందం కన్పించటంలేదు!

"సుబ్బయ్య శాస్త్రులుగారు చెప్పారంటే తు చ తప్పకుండా జరిగి తీరుతుంది. అంతటి పండితుడాయన!" అంది ముసలితల్లి బాధగా.

దీక్షితులు మాట్లాడలేదు.

అవధాని ఓ క్షణం నిట్టూర్చి దీక్షితులి వేపు చూసేడు! ఆ తర్వాత అక్కడే సుందర్ని చూసి "నువ్వు లోపలికి వెళ్ళమ్మా" అన్నాడు

సుందరి మేనమామ మాటలకి వినయంగా లేచి లోపలి కెళ్ళిపోయింది.

"ఈ ఆపద గట్టెక్కాలంటే నా కొక్కటి తోస్తుంది బావా! తప్పుగా అనుకోకపోతే చెబుతాను" అన్నాడు అవధాని మెల్లిగా

దీక్షితులు కనురెప్పలెత్తి బావమరిది వైపు చూసేడు.

సుభద్ర అన్నగారివైపు ఆదుర్దాగా చూసింది

"బావా, నీ వయసెంత వుంటుందంటావ్?" అడిగేడు అవధాని.

"నలభయిరెండు" చెప్పేడు దీక్షితులు

"నీకు నలభయి దాటేయి. సుభద్ర ముప్ఫయ్యేడు! ఇరవైయ్యేళ్ళకి కాపురంచేసేరు మీరు! సుభద్ర మాటల్లో చెప్పకపోయినా దానికి నువ్వంటే ఎంత ప్రాణమో నాకుతెలుసు! ఈ ఇరవైయేళ్ళలో అది పట్టుమని పదిరోజులు నిన్ను విడిచి వుండనిమాట నీకుతెలుసు! అలాంటిది–అశుభం అనకూడదుగాని నువ్వులేకుండా సుభద్ర బ్రతగ్గలదా? ఆమెకు ముందెంతో జీవితం వుంది. కేవలం కొడుకు పుట్టేడని నమ్మ




కాకు

డాక్టరు దయానందం దగ్గరకి పరిగెత్తుకొచ్చేడు చిదంబరం.

"డాక్టర్! నాకేదో వళ్ళంతా తేలికయిపోతున్నట్టుగా వుంది గాలిలో ఎగురుతున్న అనుభూతి కలుగులోంది" అన్నాడు అదుర్దాగా.

"ఒక్క నిమిషం మీ కాళ్ళు చూపించండి ముందు" అన్నాడు భయంగా డాక్టరు దయానందం.

–కె.ఎస్. ఎ లక్ష్మినారాయణ (హైద్రాబాద్)





### ఉద్యోగం

పున్నారావు తాను పనిచేస్తున్న కంపెనీలో పుల్లారావుకి ఉద్యోగం ఇప్పించాలనుకున్నాడు.

ఓ రెకమండేషన్ లెటర్ రాసి పుల్లారావుకి ఇచ్చి మేనేజరు దగ్గరకి పంపించాడు.

"మానేజరుగారు ఏమన్నారు?" బయటికి వచ్చిన పుల్లారావుని అడిగాడు పున్నారావు.

"రేపట్నుంచి నిన్ను కూడా రావద్దన్నారు" అన్నాడు పుల్లారావు.

-అరుణారుణ్ (హైద్రాబాద్)

కుంకుమలు పోగొట్టుకొని మోడులా ఆది బ్రతికినా చచ్చినదానితో సమానమవుతూంది. అందుకే................ వాడు లేడనుకోండి వాడు లేకపోతే నమస్యే లేదు. వాడింకా రోజుల పిల్లవాడు! ఒక్క వర్లగింజబాలు! కాస్త బాధగావున్నా.... తొందరలోనే వాణ్ణి మరచిపోతాం!" అలా అంటూన్నప్పుడు అవధాని గొంతువణికింది.

"అవధానీ!" దీక్షితులు అదిరిపడి అరిచేడు

"ఏమంటున్నావు? వాణ్ని.... వాణ్ని.... ఇంత పాపపు ఆలోచన వచ్చిందేమయ్యా నీకు!" అతను నిలువునా వణికిపోతూ అన్నాడు.

"ఆవేశపడకు బావా, ఆలోచించు! వాడు పుట్టి యిన్ని అనర్థాలకి కారణం అవుతూంటే వాణ్ని కొడుకనే మమకారంతో కోరి కళ్ళో కార్చిచ్చు రగిలించుకుంటావా?"

సుభద్ర దుఃఖాన్ని దిగమ్రింగుకొని పిల్లాణ్ణి ఎత్తుకొని గదిలోకి పారిపోయి భోరుమంది.

అవధాని జాలిగా అటువేపుచూసి "చూసేవా బావా, సుభద్రకి నువ్వంటే ఎంత ప్రేమో! తొమ్మిదినెలలుమోసి పెంచిన పిల్లవాణ్ని తనకి కాకుండా చేస్తానంటే మరొకప్పుడయితే ఆడపులిలా మీదపడి పీకేది! కాని.... యిక్కడ వాడు-తని మాంగల్యానికి, పసుపుకుంకుమలకి ప్రత్యర్థివాడు! ఆడది తల్లిగా పిల్లల్ని ఎంత గొప్పగా ప్రేమించి లాలించినా-టైమొస్తే తన సౌభాగ్యానికే ప్రాధన్యతయిస్తుంది! అది ఆడదాని బలహీనతో-భర్త సాంగత్యంపట్ల ఆమె కుంత అపేక్షో తెలియదు! అందుకే సుభద్ర యీ విషయంలో తన అంగీకారాన్ని ఎలా తెలిపిందో చూడు!" అన్నాడు

దీక్షితులు కాస్సేపు మాట్లాడలేదు.

ఆ తర్వాత మంద్రస్వరాన అన్నాడు "నా వయసెంతని అడిగేవుకదూ!"

"అవును"

"బాగా గుర్తుచేసేవ్! నేను నలభయి దాటేసేను! యాభయ్యవ పడిలోపడ్డాను. ఇప్పుడు .... ఇప్పుడు.... ఎటూకాని వయసులో వాడెందుకు పుట్టివుంటాడంటావ్? బ్రతుకుమీద ఎన్నో ఆశలతో-కోరికలతో వాడి కళ్ళెలా మెరుస్తున్నాయో చూడు! వాడి మూసిన గుప్పెళ్ళలో ఎన్నెన్ని బలమైన నిరయాలు, ఆశయాలు వున్నాయో తెలుసుకో! వాడెంత గొప్పవాడు కావాలని పుట్టేడో! వాడి భవిష్యత్తుని త్రుంచెయ్యటానికి, వాణ్ని లేకుండా చెయ్యటానికి మనమెవరం! నా జీవితం నడిగీత దాటింది. చూడవలసినవన్నీ చూసేను! అనుభవించాల్సినవి అనుభవించేను! నాకేం బాధలేదు! మరోసారీ విషయం మాట్లాడకు" అంటూ పైకిలేచేడు దీక్షితులు.

అలా వెళ్తోన్న బావగార్ని చూసి గాఢంగా నిట్టూర్చేడు అవధాని.

* * *

పిల్లవాడు పుట్టిన పదమూడవ రోజున పెద్దపెట్టున శాంతి చేసేడు దీక్షితులు.

శాస్త్రోక్తంగా శాంతి, నవగ్రహ పూజ, నక్షత్ర జపం ముగిసేయి. మొదటి సారిగా కొడుకు ముఖం నూనెలో చూసినప్పుడు అతని శరీరం ఆనందంతో పులకించింది. ముద్దులు మూటగడ్తూన్న వాడి చిన్నారి ముఖం చూడగానే అతని హృదయం పుత్రప్రేమతో పొంగులు వారింది.

క్షీర తర్పణం, హోమం కూడ జరిపించేడు దీక్షితులు.


బ్రాహ్మణులకు నవధాన్యాల దానం, నక్షత్రప్రతిమ దానం జరిగేయి. బీదసాదలకు అన్నదానం కూడ అట్టహాసంగానే చేసేడు.

ఆ రోజే బియ్యంలో పసివాడి పేరు కూడ రాసి నామకరణ మహోత్సవం కూడ అయిందనిపించేరు.

తండ్రి గండాన పుట్టిన ఆ పసివాడు వీర వేంకట సత్యనారాయణమూర్తిగా పేరుపెట్టించుకొన్నాడు

తతంగాలన్నీ ముగిసేక కొడుకుని వడిలోకి తీసుకొని తనివితీరా ముద్దుపెట్టుకొంటూ "నీ మనవణ్ణి సరిగ్గా చూసేవమ్మా?" అన్నాడు తల్లితో నవ్వుతూ దీక్షితులు.

ఆవిడ కొడుకువైపు అదోలా చూసింది. చూసీచూడనట్లు మనవడివైపో చూపుచూసి నిట్టూర్చింది.

డా॥ పి. వి. కె. రావ్ B.A.
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్సు స్పెషలిస్టు
వివాహము వాయిదా వేయనవసరములేదు



హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము
ములకు ఆయుర్వేదచికిత్స
పోస్టుద్వారా చికిత్స కలదు
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్ తెనాలి.
ఫోన్ : 700-1010.

బట్టల సబ్బు
135 గ్రాముల బరువుగల RATNA డిటర్జంట్ కేక్స్ డజను రు. 10 లకే లభించును. కనీస ఆర్డర్ రు 500 లు. పూర్తి వివరాలకు వ్రాయండి ఆర్డరు చేయువారు 15% Advance Draft తో Transporters, Bankers వివరాలతో వ్రాయండి

M/s. BAMA,
73, ARCOT ROAD, MADRAS-26




"వాణ్నిలా ఇవ్వండి. పాల వేళయ్యింది" అంది సుభద్ర భర్తనుద్దేశించి

దీక్షితులు పిల్లవాణ్ని తీసుకొని అటువైపు నడిచేడు.

"తనపాలిట మృత్యువునిచూసే ఇంత మురుస్తున్నాడు! ఖర్మ!" అని నుదురు కొట్టుకుంది దీక్షితులి తల్లి.

* * *

పదవనెలలో అన్నప్రాసన తలపెట్టేమని సకుటుంబ సమేతంగా రావాల్సిందని దీక్షితులు రాసిన కార్డుచూసి ముభావంగా ఫూరుకున్నాడు అవధాని.

"వెళ్దామండీ. పుట్టేక వాణ్ని చూడలేదు" అంది వైదేహి సరదాపడుతూ.

"చూడాల్సినంత గొప్పవాడేం కాదులే!" అని కసురుకున్నాడు అవధాని భార్యని.

"పోనీ సుభద్రని చూడటానికే అనుకోండి—ఎటూ పిలిచినప్పుడే వెళ్ళటం బాగుంటుంది ముద్దొచ్చినప్పుడే చంకెక్కాలి!" అంది వైదేహి.

అవధాని భార్య మాటలకి మెత్తబడి ప్రయాణం కట్టేడు

భార్యాసమేతంగావచ్చిన బావమరిదినిచూసి సంతోషించేడు దీక్షితులు. వైదేహి ఆడపడుచుని ప్రేమతో కావలించుకుని "వీడేడి?" అంది ఆప్యాయంగా.

అక్కడే గడప పట్టుకొని నోట్లో వ్రేలుంచుకుని ఆశ్చర్యంగా చూస్తోన్న సత్యాన్ని చూసి నవ్వుతూ చేతులుచాచింది. వాడు ఏమాత్రం కొత్తలేకుండా తప్పటడుగులు వేస్తూవచ్చి అత్త వడిలో కూర్చున్నాడు.

"వాడికసలు అదురూబెదురూ లేదమ్మా" అంది సుభద్ర నవ్వుతూ. నల్లటి వంకీలజుట్టు పాలబుగ్గలు, చక్రాల్లాంటి కళ్ళు—సత్యం ఎంతో ముద్దుగా బొద్దుగావున్నాడు.



మెట్లు?

ఇంటర్వ్యూ జరుగుతోంది.

బోర్డు చైర్మన్ చలమయ్య ప్రశ్నలు వేస్తున్నాడు.

"ఈ అంతస్తులోకి రావడానికి ఎన్ని మెట్లెక్కవలెను?" అన్నాడు చలమయ్య

"అసలు మెట్లెక్కలేదండీ. ఇది గ్రవుండ్ ఫ్లోరు" వినయంగా గుర్తుచేశాడు విశాల్.

—కె.ఎస్.ఎ లక్ష్మీనారాయణ (హైద్రాబాద్)

"ఎవలూ?" అన్నాడు సత్యం అత్త కళ్ళలోకి గుచ్చిచూస్తూ.

"అత్త! అత్త!" అంది సుభద్ర నవ్వుతూ

"త్త! త్త!" అన్నాడు సత్యం కళ్ళు చిలిపిగా చిట్లిస్తూ.

"అమ్మో! వీడికి మాటలుకూడ వచ్చేస్తున్నాయి!" అంది వైదేహి ఆశ్చర్యంగా.

"అవునమ్మా వదినా! వీడికి పదో నెలలోనే—మాట—నడక వచ్చేసేయి!" అంది సుభద్ర మురిపెంగా.

"చూసేరా! మీ మేనల్లుడు అప్పుడే ఎన్ని పద్యాలు నేర్చేడో!" వాకిట్లో కబుర్లుచెబుతున్న భర్త దగ్గరకి ఎత్తుకొని తీసికెళ్ళింది వైదేహి.

అవధాని సత్యంవైపు అనాసక్తిగా చూసేడు.

బూరిబుగ్గలతో, చిలిపికళ్ళతో వైదేహి చెప్పినట్లు 'మామ! మామ!' అంటూన్న పసివాణ్ని చూసి ఓ క్షణం అతని మనసుచలించింది. చిరునవ్వుతో మేనల్లుడిని ఎత్తుకునేందుకు చేతులు చాచేడు.

* * *

అన్నప్రాసన అనుకొన్నదానికంటే ఘనంగానే జరిగింది.

సత్యం ముందు ముందుగా బంగారాన్ని—డబ్బుని ముట్టుకోవటం గురించి సంబరంగా చెప్పుకుంటూ నవ్వుకుంటూన్న వేళ!

దీక్షితులు 'అబ్బా' అంటూ అరిచి మంచమ్మీద ఒరిగిపోయేడు.

ఆనందంగా కబుర్లాడుకుంటున్న ఆ కుటుంబమంతా ఒక్కసారి కంగారుపడిపోయేరు.

అవధాని హడావుడిగా డాక్టర్ని తీసి

సినీ కళాకారులు కాదల్చుకున్నవారికి సుస్వాగతం

మద్రాసు. హైదరాబాదు, తదితర ప్రాంతములందు నిర్మితమయ్యే చిత్రములలో అవకాశము కోరువారు పూర్తి వివరములు, అభిలాషను (నటన-సాంకేతికము) తెలియజేస్తూ పాస్‌పోర్టు సైజు ఫొటో, స్వంత చిరునామాగల 35 పైసల కవరు పంపించండి మీకు తగినపాత్రలు నిర్ణయించి తెలియజేయగలము. మానుండి తగు సమాచారము లేనిదే, స్వయం సంప్రదింపులు జరుపబడవు.

కరస్పాండెంటు,
సినీ కళా కేంద్రం, 10-5-12, రామారావుపేట,
కాకినాడ-533004.
(CA-612)



### మొదటి ఆపరేషన్

డాక్టరు ఆండాళ్ తన మొదటి ఆపరేషన్ భర్త రంగనాథానికే చేయవలసి వచ్చింది.

"మీకు భయం వెయ్యలా?" అడిగింది డా. విమల.

"అందుకేగా ఆయనచేత మూడు లక్షలకి ఇన్స్యూర్ చేయించాను" అంది డా. ఆండాళ్.

—టి. మురళీకృష్ణ (మావికొండ)

కాచ్చేరు. డాక్టరు ఏదోయింజక్షనిచ్చి "ఇక్కడ లాభంలేదు. పట్నం తీసుకుపోండి" అన్నాడు.

అప్పటికప్పుడు మున్సబుగారి కారు తీసి కొని అందరూ అవధానివాళ్ళ వూరు చేరేరు.

దారి పొడుగునా దీక్షితులు తల్లి కనిపించని ప్రతిదేవుడికి మ్రొక్కుతూనే వుంది.

సుభద్ర నిశ్శబ్దంగా ఏడుస్తోంది.

ఇదేం తెలియని సత్యం కార్లో చేస్తూన్న అల్లరి ఎవరికి ఆనందం కల్గించకపోగా, ఇదంతా వీడిశనే! అని ఎవరికివాళ్ళు మన సులో తిట్టుకుంటూనే వున్నారు.

అవధాని పలుకుబడంతా వుపయోగించి బావగార్ని పెద్దడాక్టర్లకు చూపించేడు.

దీక్షితులికి వచ్చింది హార్ట్ఎటాక్. హాస్పిటల్లో ఎడ్మిట్ చేశారు.

సుభద్ర హాస్పిటల్లోనేవుండి భర్తని జాగ్రత్తగా చూసుకొంటోంది.

అవధాని ఇంటికీ-హాస్పిటల్ కీ తిరుగుతున్నాడు.

వైదేహి విసుక్కోకుండా ఎప్పటికప్పుడూ అన్నీ సమకూరుస్తోంది.

ముసలమ్మ ప్రార్థనలు చేస్తోంది.

అవధాని హాస్పిటల్నుండి రాగానే "ఎలా వుంది?" అంది ఆదుర్దాగా.

"వచ్చినరోగం సామాన్యమైందేమీ కాదు. బతికి బయటపడితే అంతేచాలు!" అన్నాడు అవధాని

"ఓరి, భగవంతుడా! వాడి చేతులమీదుగా నా జీవితం తెల్లారిపోతుందనుకున్నాను ఈ ముసలి వయసులో నాకే శోకమూ తెచ్చి పెట్టకు తండ్రీ:" అంటూ ఏడుస్తోందావిడ.

"ఏమైనా ఆ రోజు నేను చెప్పింది ఎవరికీ నచ్చలేదు. ఈరోజు ఏం జరిగినా అనుభవించ


## జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



### జలుబును పోగొట్టుకోవచ్చు


ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

### జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే సారిగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

### కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం



# కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-232 TL

వచ్చిందే." అవధాని అక్కడే ఆడుకుంటూన్న సత్యాన్ని కసిగా చూసి లోపలికెళ్ళిపోయేడు

ఆవిడ మనసు వాడివల్ల కఠినంగా మారిపోయింది.

'వీణ్ణి.... పిల్లవాడనుకొని ప్రేమగా పెంచుతున్నాం! వీడు చివరికి పాపై తండ్రినే కాటెయ్యబోతున్నాడు! ఆరోజు అవధాని మాటలు వింటే ఏ అనర్ధమూ వుండేది కాదు! సుభద్రకి కాదు-కూడదంటే యింకా కనే వయసుంది! తనకి....? అన్నీ ఆశలూ పెట్టి పెంచుకున్న ఒక్కగానొక్క కొడుకు! సుభద్రకి దేవుడిలాంటి భర్త వున్నాడు! తను వైధవ్యంతో వాణ్ణి పెంచింది వాడు పోవటం చూడటానికా!'

ఆవిడ నిలువెల్లా వణికిపోతోంది.

'బామ్మా!' అంటూ దగ్గరకొచ్చిన మనవణ్ణి మొదటిసారిగా ఛీదరించుకుని దూరంగా త్రోసేసిందావిడ

* * *

—దీక్షితుల్ని డిస్చార్జి చేసేరు!

సుభద్ర వారంరోజుల క్రితమే అవధాని తీసికెళితే యింటికెళ్ళిపోయింది.

అవధాని దగ్గరుండి బావగార్ని తీసికొచ్చేడు

గుమ్మంలో వైదేహి దీక్షితులికి ఎర్రనీళ్ళు దిష్టితీసి వీధిలో పారబోసింది.

సుందరి గబగబా వచ్చి తండ్రిని కన్నీళ్ళతో కౌవలించుకుంది. ముసలమ్మ వణుకుతూన్న చేతులతో ఆప్యాయంగా కొడుకు వళ్ళంతా తడివింది

"నాయినా, వచ్చేసేవా?" అంటూ గొణిగింది

సుభద్ర లోపల్నుండి బయటికి రాలేదు.

"సుభద్రా!" దీక్షితులు పిలిచేడు. ఆ స్వరం ఇంకా బలహీనంగానే వుంది.

సుభద్రనుండి జవాబు రాలేదు

'బదులుగా విన్పిస్తోన్న వెక్కిళ్ళు సుభద్రవేనా?' అర్థం కాలేదు దీక్షితులికి.

అతను మంచం మీద దిండుకి జేరబడి "సత్యం ఏడి?" అన్నాడు

"బావగారికి హార్లిక్సు తీసుకురా" అన్నాడు అవధాని భార్యతో. వైదేహి హార్లిక్సు కలిపు కొచ్చి గ్లాసు దీక్షితులికందించింది.

"సత్యం ఏడమ్మా?" గ్లాసందుకుంటూ కూతుర్ని అడిగేడు దీక్షితులు. సుందరి కళ్ళు ఎర్రబడిపోయేయి. వస్తున్న కన్నీళ్ళాపుకుంటూ యింట్లోకి పరుగెత్తింది.

దీక్షితులు అనుమానంగా బావమరిది వైపు చూసేడు. అవధాని ఆ చూపుని తప్పించుకొంటూ "హార్లిక్సు తాగు బావా" అన్నారు.

దీక్షితులు బావమరిది వైపు తీవ్రంగా చూసేడు. "సత్యం ఏడని అడుగుతున్నాను" అన్నాడు కోపంగా.

సమాధానంగా సుభద్ర ఒక్క పరుగున వచ్చి భర్తకాళ్ళని చుట్టుకుపోయింది.

"వాడిక మనకు లేడండి" అంది భోరున ఏడుస్తూ.

దీక్షితులు స్థాణువులా చూసేడు. [line reads: దీక్షితులు ప్రమాన్పడి చూసేడు.]

ఆతని చూపులు అనుమానంతో అవధాని వేపు తిరిగాయి!

"నాకేం తెలియదు. ఒట్టు బావా! నేను ఆఫీసులో వుండగానే వాడు కాలుజారి మెట్ల మీదనుండి పడ్డాడని కబురొచ్చింది" అన్నాడు భయంగా.

అతను బాధగా గుండెని రుద్దుకున్నాడు.

సుభద్ర మోకాళ్ళ మీద తలపెట్టుకొని కుమిలి కుమిలి ఏడుస్తోంది!

అలా ఎంతసేపు గడిచిందో!

"నేను వెళ్ళొస్తానురా అబ్బాయి!"

దీక్షితులు తలయెత్తి చూసేడు.

ఎదురుగా తల్లి చిన్న ట్రంకు పెట్టెతో నిలబడి వుంది.

"ఎక్కడికి?"



దాహం

"మంచినీళ్ళు ఎందుకు తాగుతార్రా?" అడిగాడు మాష్టారు పాల్‌ని.

''దాహం వేస్తే తాగుతారు'' అన్నాడు పాల్

"దాహం ఎందుకు వేస్తుంది?''

"మంచినీళ్ళు తాగనందుకు" అన్నాడు పాల్.

—వి ఎ విక్టర్ బాబు (రాజమండ్రి)

"కాశీకి. ఎదురు వాళ్ళంతా వెళ్తున్నారు" అందావిడ.

దీక్షితులు నిస్పృహగా నవ్వాడు.

"దేవుడు మనకంత మేలు చేసేడామ్మా?" ఆవిడ క్షణం తప్పుచేసినట్లు తలదించుకొంది.

"ఇలాంటప్పుడు మమ్మల్ని వదిలేసివెళ్తారా అత్తయ్యా!" సుభద్ర అత్తగారి కాళ్ళకు చుట్టుకుపోయింది!

సుభద్ర దుఃఖంచూసి ఆవిడ కళ్ళలో నీళ్ళూరేయి.

పమిటకొంగుతో కళ్ళు ఒత్తుకుంటూ "నా కొడుకు బ్రతికొస్తే కాశీ వస్తానను కొన్నాను వాడు తిరిగొచ్చేడు. అంతా తిప్పి తిప్పి సంవత్సరం నిండని పసివాడిగురించి మీరంతా యింతగా కుమిలిపోతారని నేననుకోలేదు! అర్ధసంవత్సరం పెంచినా—అరవైయేళ్ళు పెంచినా తల్లిప్రేమకి తేడా వుండదని తెలుసుకోలేని దౌర్భాగ్యురాల్ని! ఇంత వయసొచ్చినా ఎదుట ఆడదానిహృదయం గ్రహించలేని నాలాంటి అల్పురాలు మీ అందరిమధ్యా వుండతగదు! అమ్మా! సుభద్రా! ఇంత కష్టంలో నిన్నొదిలేసివెళ్తున్నందుకు క్షమించు! భగవంతుడు నన్ను క్షమించి దర్శనమిస్తే—ఆ కాశీ విశ్వనాధుణ్ణి మీగుండెమంట తీర్చమని అడుగుతాను, ఆగంగతల్లి ఆదరిస్తే నాపాపిష్టి శరీరాన్ని పునీతం చేసుకుంటాను." ఆవిడ మరోమాటకి ఆస్కారమివ్వకుండా ముందుకి నడిచింది.

దీక్షితులింక తల్లిని వారించలేదు!

అత్తగారి మాటలు అర్ధంకాని సుభద్ర నిశ్చేష్టవుగా ఆమె వెళ్ళినవేపే చూస్తుండిపోయింది. *


ఎలిమెంటరీ స్కూలు, హైస్కూలు, కాలేజి

టెక్స్టు బుక్స్ అండ్ గైడ్స్

హోల్ సేల్ అండ్ రిటైల్ గా లభించును

శ్రీ వెంకటేశ్వర బుక్ ఏజెన్సీస్

4 వ లైను, బ్రాడీపేట, గుంటూరు - 2

ESWAR/GNT.